ఛలో కలెక్టరేట్ ముట్టడి గోడ పత్రిక విడుదల

కొందుర్గు, డిసెంబర్ 18, (ప్రభాతవార్త) : నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య స్థానిక నాయకులతో కలిసి ఆదివారం కలెక్టరేట్ ముట్టడి గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరు పేద ప్రజలు ఉండటానికి ఇళ్లు లేక నానా ఇబ్బందులు పడుతుంటే వారికి డబుల్ బెడ్ రూంలు ఇస్తామని హామీ ఇచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయకుండా పట్టణాలలో అక్కడక్కడ డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టి ఇదిగో ఇస్తున్నాం.. అదిగో ఇస్తున్నాం అని ప్రజలకు ఆశ చూపి మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇది ఎంత వరకు సమంజసం అని ఆయన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిరుపేదల సమస్యలు తీరడం కోసమే ఈనెల 20వ తేదిన ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమాన్ని ప్రతి నిరుపేద తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ నాయకులు కృష్ణ, బందెమ్మ, యాదమ్మ, పద్మమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

కొత్తూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : కొత్తూర్ మండలంలో ఆదివారం బహుజన సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా పలుగూడెం గ్రామంలో పలువురు ప్రజలకు బహుజన సమాజ్ పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తూర్ మండల అధ్యక్షుడు ఇంద్రసేన మాట్లాడుతూ.... బహుజన కులాలకు బహుజన సమాజ్ పార్టీ మాత్రమే న్యాయం చేయగలరన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి పార్టీలు అగ్రవర్ణ పార్టీలు కాబట్టి బీసీలై నటువంటి పేదవారిని అణిచివేయడానికి వారు ఇచ్చిన రిజర్వేషన్ శాతం బట్టి మనకు అర్థమవు తుంది కానుక మనకందరికి న్యాయం కావాలంటే బహుజన రాజ్యం రావాలని, అందుకు బహుజనులందరూ ఏకమై బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన రాజ్యం తెచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మండల అధ్యక్షులు దానని ఇంద్రసేన, ఉపాధ్యక్షుడు ఎమ్మె శ్రీశైలం, బూత్ కమిటీ అధ్యక్షులు పెంజర్ల దేశాల సుదర్శన్, పలుగుడం బూత్ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఏ నెట్‌వర్క్ అయినా నో సిగ్నల్

మండల కార్యాలయం వద్దే నెట్‌వర్క్ సమస్యలు
ఫోన్ వస్తే బయటకు పోతున్న సిబ్బంది

మొయినాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : ఫోన్‌వస్తే కూర్చీ నుండి లేవాల్సిందే.. మొయినాబాద్ మండలంలోని తహశీల్దార్ చుట్టు పరిసర ప్రాంతంలో నో సిగ్నల్, మొయినాబాద్ మండల కార్యాలయాలతో పాటు, మండల ప్రజా పరిషత్, మహిళా సమాఖ్య భవనం, జిల్లా పరిషత్, ప్రక్కనే పోలీస్టేషన్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి, మండలంలోని ప్రజలు నిత్యం ప్రభుత్వ పథకాల కోసం, రైతుల సమస్యల కోసం, పోలీస్టేషన్‌కు వారి వారి సమస్యలతో నిత్యం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తూ ఉంటారు. అయితే అన్నింటికి మించి రెవెన్యూ కార్యాలయంలో ధరణి పోర్టల్‌తో రిజిస్ట్రేషన్‌లు తహశీల్దార్ కార్యాలయంలోనే జరుగుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఎమ్మార్వో ఆఫీస్‌లో ఏ నెటవర్క్ సిగ్నల్ ఉండకపోవడంతో అటు ఆఫీసర్‌లు, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమార్వో కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వం అధికారులు, తహశీల్దార్‌తో సహ ఫోన్ వచ్చిందా ! కూర్చీనుండి లేచి భయటికి వెల్లాల్సిందే, లేదంటే ఫోన్ వినబడదు. పోలీస్టేషన్‌కు వచ్చిన బాధితులు, పోలీస్ సిబ్బంది సైతం ఫోన్

మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయం

మోగితో లేచి భయటకు వెల్లాల్సి వస్తుంది. ప్రజలు ఆఫీసర్ వద్దకు వచ్చి వారి సమస్యలు చెప్పుతున్న సమయాల్లో, ఏవరైనా సూపిరియర్ అధికారుల నుండి ఫోన్ వస్తే కచ్చితంగా కూర్చీనుండి లేచి భయటకు వెలితే కనీసం ఫోన్‌లో మాటలు వినబడుతాయి లేదంటే అంతే సంగతి, ధరణితో రిజిస్ట్రేషన్, తధితర ప్రభుత్వ దరఖాస్తులు చేసుకుంటే ఫోన్‌లో సిగ్నల్, రాక ఓటీపీలు రావు, ప్రభుత్వ పథకాలు ఏదైనా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ లో ధరఖాస్తును చేసుకున్నతురువాత ఒటీపి రాక ఎన్నో పనులు నిత్యం పెండింగ్‌లో పడుతున్నాయి. ఈ సమస్య గత కొన్ని నెలల తరబడి అటు అధికారులు, ఇటు ప్రజలు తలబట్టుకుంటున్నారు, జీయో, ఎయిర్‌టల్, ఐడియా, బిఎస్ఎన్ఎల్, వోడాఫోన్, సిగ్నిల్ ఏదైనా కాని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న పరిసర ప్రాంతాల్లో సిగ్నల్ లేకపోవడం ఇది ఉన్నత అధికారులు, చోరవ తీసుకోకపోవడమే అని సమాన్య ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే ఉన్నత అధికారులు చోరవతీసుకోని నెట్‌వర్క్‌లతో మాట్లాడి సిగ్నల్ టవర్‌ను ఏర్పాటుచేయాలని ప్రజలు వేడుకోంటున్నారు. ప్రస్తుత రోజుల్లో ఎన్నో రకాల ఫైల్స్‌ను ఫోన్‌ల నుండి డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. నెటవర్క్‌లేక ఫోన్‌లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోం టున్నామని అన్నారు. ఆఫీసర్‌లతో మాట్లాడాలన్నా, ఆఫీసర్‌లకు కార్యాలయాల్లో ఉన్నప్పుడు ఫోన్‌చేసి సమస్యలు విన్నవించుకుందామంటే ఫోన్ వాయిస్ వినబడదు, చిన్న, చిన్న సమస్యలకు, ఫోన్‌లో తెలుసుకోవాల్సిన సందేహాల కోసం సైతం కార్యాలయానికి నేరుగా పోవాల్సిందే అని మండల ప్రజలు అంటున్నారు. ఫోన్‌లో సిగ్నల్స్ రాక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. అధికారాలు, వెంటనే స్పందించి తహశీల్దార్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో సిగ్నల్ టవర్‌ను ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

వివాదానికి కారణమైన స్థలం

ధరణి సాకుతో అమ్మిన భూములను అమ్ముతున్న మోసగాళ్లు

- టీఆర్ఎస్ సీనియర్ నేత మల్లేష్‌యాదవ్

మహేశ్వరం, డిసెంబర్ 18, (ప్రభాతవార్త) : రెవెన్యూ లొసుగులను అడ్డంపెట్టుకొని దరణి పోర్టల్‌లో నమోదు కాలేదని అమ్మిన భూములనే తిరిగి అమ్ముతూ భూ యాజమానులు మోసాలకు పాల్పడుతున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మన్సాన్‌పల్లి మాజీ సర్పంచి వి.మల్లేష్‌యాదవ్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... మన్సాన్‌పల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 30, 31, 324లలో పది ఎకరాలలో వెంచర్ చేసిన పూర్ణ చందర్‌రావు 2006లో దబిల్‌గూడ గ్రామానికి చెందిన బుగ్గని మల్లేష్, బుగ్గని రవీందర్ అనే వ్యక్తుల నుంచి 40 ఫీట్ల దారి కోసం పది లక్షల రూపాయలు చెల్లించి కొనుగోలు చేశారని, అట్టి భూమి మొటేషన్ చేయించుకోకపోవడంతో సదరు వ్యక్తులు తిరిగి ఇతర వ్యక్తులకు విక్రయించారని అన్నారు. ధరణి రికార్డుల్లో పాతవారిపేరే కొనసాగుతుండటంతో వారు ఇటీవల రాయలసీమా వ్యక్తులకు విక్రయించి వివాదం చేస్తున్నారని ఆరోపించారు. దబిల్‌గూడ గ్రామానికి చెందిన బుగ్గని ఇస్తారి మధ్యవర్తిగా పూర్ణ చందర్‌రావు దారి కొనుగోలు చేశారని గుర్తు చేశారు. మోసాలకు పాల్పడుతున్న భూ యజమా నులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని మల్లేష్‌యాదవ్ డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సురదీర్ ఎకగ్రీవంగా ఎన్నిక

చేవెళ్ళ,డిసెంబర్ 18,ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం నూతన జిల్లా అధ్యక్షుడుగా ఘనపురం సురదీర్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదివారం జిల్లా గౌవర అధ్యక్షుడుగా ఘనపురం సురదీర్‌ను ఎన్నిక చేశారు. నూతనంగా జిల్లా గౌరవ అధ్యక్షుడుగా ఎన్నుకైన సురదీర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతం పోరాటం చేస్తామన్నారు. సిపిఎస్ విధానంను రద్దు చేసి అర్ధిక భద్రతతో కూడిన పాత పెన్షన్ విదానంను అమలు చేయాలన్నారు. 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా నియామక ప్రక్రియ పర్తిగా 2004 సెప్టెంబర్ కంటే ముందు జరిగినందున తక్షణమే డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయు ఎంఎల్‌సి ఎన్నికలలో ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఓటు హక్కు అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్నటువంటి మూడు డిఎలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండటం వలన విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది, ఎస్‌జిటిలకు స్కూల్ అసిస్టెంట్‌లుగా స్కూల్ అసిస్టెంట్‌లకు సిహెచ్ఎంలుగా ప్రమోషన్‌లు కల్పించాలన్నారు. పాఠశాలలో శుభ్రతకు ప్రత్యే నియామకాలు చేపట్టి, పాఠశాలను శుభ్రంగా ఉంచాల్సిన భాద్యత ప్రభుత్వంకు ఉందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇహెచ్ఎస్ సదుపాయం వెంటనే అమలులోనికి తీసుకువచ్చి ఉద్యోగుల కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు.

ఎమ్మెల్యే విద్యార్హతపై ఏనాడో ఫిర్యాదు చేశా..

- దొంగ ఓటు ఆరోపణపై ఈసీ మౌనమేల
- రోహిత్‌కు టిక్కెట్ ఇప్పించినందునకు క్షమాపణలు
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి విద్యార్హతలపై తాను ఏనాడో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.రమేష్ మహారాజ్ తెలిపారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు దృవీకరణ పత్రాలు సమర్పించారని, ఆయనపై అనర్హత వేటు వేసి ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని అధికారులను కోరినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. అప్పట్లో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల మధ్య దోస్తానా ఉన్నందున కాంగ్రెస్ ఫిర్యాదులను బుట్టదాఖలు చేశారని, ఇప్పుడు పాత అంశాలను తెరపైకి తీసుకురావడం పట్ల రమేష్ స్పందించారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నేతలు పీ.జనార్ధన్‌రెడ్డి, సాయిపూర్ నర్సింహులు, నర్సిరెడ్డి తదితరులతో కలిసి మాట్లాడారు. నిరుడు జరిగిన పట్టణభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాండూరు ఎమ్మెల్యే ఓటు హక్కు వినియోగించుకున్నారని, దానిపైనా ఈసీ విచారించాలని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రమేష్ మహారాజ్ వాపోయారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపి చర్యలకు ఉపక్రమించాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల్లో తనకు ఆరోగ్యం సహకరించనందున పోటీ నుంచి తప్పుకొని యువకుడైన రోహిత్‌రెడ్డికి కాంగ్రెస్ టిక్కెట్ ఇప్పించానని గుర్తు చేశారు. యువకుడైన రోహిత్ తమ నమ్మకాన్ని వమ్ము చేసిన ప్రతి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో తలదూర్చడం సిగ్గు చేటన్నారు. తాండూరులో రౌడీయిజం, గుండాయిజం రాజ్యమేలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనపై వచ్చిన డ్రగ్స్, పబ్స్ ఆరోపణలపై నిగ్గు తేల్చాల్సిన బాధ్యత ఈడీ, సీబీఐ తదితర ప్రభుత్వ సంస్థలపై ఉందని స్పష్టం చేశారు. ఇంతటి ఆరోపణలు వస్తున్న వ్యక్తికి తాను టిక్కెట్ ఇప్పించినందునకు ప్రజలు క్షమించాలని రమేష్ మహారాజ్ విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చారిత్రక తప్పిదాలను మరోసారి చేయబోనని అన్నారు. యువకులు తనను మన్నించాలని, వచ్చే ఎన్నికల్లో ఈ ఎమ్మెల్యేకు డిపాజిట్లు కూడా దక్కవని జోక్యం చెప్పారు. ఇన్నాళ్లు ఎమ్మెల్యే రోహిత్ తప్పుడు పనులలో భాగస్వామిగా ఉన్న వ్యక్తి నేడు పార్టీ మారగానే మీడియాకు ఎక్కడ శోచనీయమని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కంటే పెద్ద మోసగాడైన సదరు వ్యక్తి చరిత్ర తాండూరులో అందరికీ తెలుసన్నారు. విద్యావికాస్ ఆస్తుల జోలికి వస్తే సదరు వ్యక్తికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తమ సొంత ఆస్తుల వ్యవహారాలలో తలదూర్చితే దేనికైనా సిద్ధమని రమేష్ మహారాజ్ స్పష్టం చేశారు.

మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

పట్టణంలో రోడ్లకు బిటీ వేసి మరమ్మత్తులు

ఘట్‌కేసర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్‌లో దెబ్బతిన్న రోడ్లకు బిటిలతో మరమ్మత్తులు చేయించారు. పట్టణంలోని పాత జాతీయ రహదారి, ఎదులాబాద్‌రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా, కరీంగూడ రోడ్డు తదితర చోట్ల రోడ్లపై గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ నుంచి రోడ్ల మరమ్మత్తులకు నిధులు కేటాయించడంతో అధికారులు పనులు చేపట్టారు. రైల్వేగేటు వద్ద వంతెన పిల్లర్ వద్ద, కరీంగూడ రోడ్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ దగ్గరుండి రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటలకు కాంట్రాక్టర్, కార్మికులతో పనులు చేయించారు. మున్సిపల్ కౌన్సిలర్ ఎస్‌కె. జహంగీర్, బత్తుల నరేశ్‌యాదవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్, నాయకులు రహీం, ఫీరోజ్, ఫయిమ్, శివారెడ్డి, రవికాంత్, నసిన్, ఖాధీర్ ఉన్నారు.

ఘట్‌కేసర్‌లో రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలాభివృద్ధి

మాట్లాడుతున్న బీజేపీ పార్టీ నాయకులు

కొత్తూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : కొత్తూర్ మండలంలోని గూడూరు గ్రామంలో బీజేపీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ పార్టీ గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా షాద్‌నగర్ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆమ్దాపురం నర్సింహ్మాగౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అనేక పథకాలకు నిధులు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటికి అనుగుణంగా నిధులు ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేయాల్సింది పోయి గ్రామ పంచాయతీల అకౌంట్స్ ఫ్రీజ్ చేస్తూ గ్రామాలాభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, పల్లెవనాలు, స్మశాన వాటికలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేస్తూ ఉన్న కూడా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ నిధులను దుర్వినియోగం చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రూపాయి కిలో బియ్యం అలాగే కరోనా సమయంలో ప్రతి వ్యక్తికి పది కిలోల బియ్యాన్ని అలాగే గ్రామ గ్రామాల్లో ఉచిత టీకాలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, అలాగే అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు కేంద్రమే సహకరిస్తుందని కనుక పల్లెల్లో గ్రామ గ్రామాన ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేరవేసి ప్రతి గ్రామంలో బీజేపీని బలోపేతం చేస్తామన్నారు. ఈసమావేశంలో మహేందర్‌రెడ్డి, శివలింగం, ఆకుల ప్రదీప్, కోస్గి మల్లేష్, ఏనుగు విజయ్‌భాస్కర్‌రెడ్డి, జి.రఘు, పోచయ్య, కుమార్‌గౌడ్, రాజేష్‌గౌడ్, శ్రీకాంత్, శేఖర్, సుధాకర్, సాయి, రఘు, రమేష్‌గౌడ్, పవన్, ప్రవీణ్, మధు, భాస్కర్‌నాయక్, బీజేపీ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

తుంపెర సేద్యంతో నీరు ఆదా..

పంటల అధిగుబడి అధికం.. ఆసక్తి చూపుతున్న రైతులు

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 18,(ప్రభాతవార్త): రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయి. పూర్వ కాలంలో కేవలం పశువులపై ఆధారపడి వ్యవసాయం చేసి జీవనం సాగించేవారు. ప్రస్తుత సమాజంలో అనేక అదునాతన వ్యవసాయ పరికరాలు వచ్చాయి. దీంతో రైతులు వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసుకుని పంట సాగు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు తుంపెర సేద్యం ద్వార పంటలు సాగు చేసి అధిక దిగుబడులు తీస్తున్నారు. ప్రస్తుత యాసంగిలో రైతులు తమ బోరుబావుల నుంచి తక్కువ నీటితో తుంపెర సేద్యం ద్వార పంట సాగు చేస్తున్నారు. దీంతో నీటిఆదాతో పాటు పంటసాగు విస్థిర్ణం కూడ పెరుతుందని రైతులు అంటున్నారు.

పంటల సాగు ఇలా..

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు యాసంగి పంటలలో భాగంగా వేరు శనగ, శనగ, ప్రొద్దుతిరుగుడుపువ్వు, కురగాయాల సాగు చేస్తున్నారు. వీటిని సాగు చేసేందుకు ఎక్కువ శాతం రైతులు స్పింక్లర్ల ద్వార నీరు సరఫర చేస్తారు. స్పింక్లర్ల ద్వార పంటకు నీరు అందించడం వల్లన పంటకు సరైన మోతాదులలో అందుతుంది. బోరు బావి నుంచి పైప్‌లైన్ ద్వార నీరు అందిస్తే ఎక్కువ నీటి పట్టె అవకాశం ఉంది. దీని వల్లన రైతులు స్పింక్లర్ల ద్వార పంటలకు నీరు అందిస్తారు. దీంతో నీరు ఆదా అవుతుంది పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులు అంటున్నారు.

సబ్సిడీ అందించాలి

రైతులకు అవసరమైన పనిముట్లను ప్రభుత్వం సబ్సిడిపై అందిస్తే బాగుంటుందని మండల రైతులు అంటున్నారు. ముఖ్యంగ తుంపెర సేద్యం, బిందు సేద్యంపై రైతులకు సబ్సిడి అందించి సరఫర చేయాలని మండల రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం కొంత సబ్సిడి అందిస్తే తాము కొంత ఖర్చు చేసుకుని వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసుకుంటామని అంటున్నారు. రైతులకు స్పింక్లర్లు, డ్రిప్పు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడిపై ఇవ్వాలని మండల రైతు లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వేరుశనగ పంటకు స్పింక్లర్లతో నీరు అందించడం

మండలంలో సాగు చేసిన వేరుశకర పంట

ఉత్తమ సర్పంచ్‌గా లక్ష్మీసుధ

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 18,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామ సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు ఉత్తమ సర్పంచ్ అవార్డును ఆదివారం అందుకున్నారు. హైదరాబద్‌లోని చిక్కడపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య ఆకాడమి ఆధ్వర్యంలో లక్ష్మీసుధకు ఈ అవార్డును అందజేశారు. గ్రామాల్లో ప్రజలకు విశిష్ట సేవలు అందించిన పలువురికి ఈ ఆవార్డులు అందించినట్లు నిర్వహాకులు తెలిపారు. లక్ష్మీసుధ గ్రామాబివృద్ధి కోసం చేసిన కృషిని గుర్తించి ఆవార్డుకు ఎంపిక చేసినట్లు వారు పెర్కొన్నారు. తమకు ఆవార్డు అందజేసి మంరింత భాద్యత పెంచినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ ఆవార్డుకు ఎంపిక చేయడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి జాతీయ రాష్ట్ర అధ్యక్షుడు రాధకృష్ణ, ఎం ఎం గౌతమ్, అజిత్ తదితరులు ఉన్నారు.

అవార్డును అందుకుంటున్న సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు

మిషన్ భగీరథ ఉద్యోగుల డిమాండ్లను అమలు చేయాలి

- టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్

షాద్‌నగర్, డిసెంబర్ 18, (ప్రభాతవార్త) : చాలి చాలని జీతాలతో కుటుంబ పోషన భారమైన నేట్టుకొస్తున్న మిషన్ భగీరథ ఉద్యోగుల న్యాయమై డిమాండ్లను టీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టీపీసీసీ సభ్యుడు, సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామ సమీపంలోని మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద గత మూడు రోజులుగా మిషన్ భగీరథ ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, వివిధ పార్టీల నాయకులు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాబర్‌ఖాన్ మాట్లాడుతూ... ఆంధ్ర కాంట్రాక్టర్ల చేతిలో మన ఉద్యోగులు శ్రమదోపిడికి గురవుతున్నారని, ఇలాంటి శ్రమ దోపిడిని ఎంతవరకు ఉపేక్షించబోమని ఆయన ప్రభుత్వం తీరుపై మండి పడ్డారు. ఉద్యోగులకు కనీస వేతనం 22వేల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి కార్మికులు మృతి చెందితే 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కార్మికుల అభి వృద్ధి కోసం ఏన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కాలయాపన చేస్తూ వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి రఘు, వివిధ పార్టీల నాయకులు, మిషన్ భగీరథ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న బాబర్‌ఖాన్

ఫార్మాసిటీ పనుల ప్రారంభానికి రంగం సిద్ధం

మేడిపల్లిలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు

యాచారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మాసిటీ ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సేకరించిన భూమికి రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించడంలో ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. పర్యావరణవేత్తలు, విపక్ష నాయకులు, రాజకీయ నేతలు, రైతులు ఆందోళన చేపట్టకుండా పోలీసులు బందోబస్తు భారీ ఎత్తున ఏర్పాటు చేసినట్లు పలువురు పేర్కొంటున్నారు. పనులు గోప్యంగా రహస్యంగా చేస్తున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిటీని సమర్ధవంతంగా సమిష్టిగా ఎంతో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేస్తుందని అంటున్నారు. ఫార్మాసిటీకి కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని అనుమతులు రావాల్సి ఉందోనని పలువురు పర్యావరణవేత్తలు భావిస్తున్నారు. ఫార్మాసిటీతో తెలంగాణ రాష్ట్రానికి లాభమెంత, నష్టమెంతో అని పలువురు సామాజికవేత్తలు తమ ఆలోచనా విధానాన్ని తెలియజేస్తున్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, అడ్డంకులు వచ్చినా ఫార్మాసిటీ నిర్మించి తీరుతామన్నట్లు రాష్ట్ర ప్రభు త్వం వివరిస్తున్నట్లు తెలుస్తుంది. ఫార్మాసిటీ ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రులు వస్తారా కేవలం రాష్ట్ర ప్రభుత్వం నుండి పెద్ద హాజరవుతారో వేచి చూడాల్సిందే.

సీఎం కేసీఆర్,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

కొడంగల్,డిసెంబర్ 18ప్రభాతవార్త

గిరిజన తండాల అభివృద్ధిలో భాగంగా తండాలకు బీటీ రోడ్లు మంజూరీకై నిధులు కేటా యించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు గిరిజనులు ముఖ్యమంత్రి కేసీఆర్,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిల చిత్రప టాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఆదివారం మండల పరిధిలోని అప్పాయిపల్లి ఎంపీటీసీ రాము నాయక్ ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే చిత

చిన్నారులపై.. చలి పంజా

బయట తిరగడంతోనే..

చలికాలంలో చిన్నారులు, వృద్ధులకు అనేక అనారోగ్యాలు వస్తుంటాయి. నెలనుంచి చలిబాగా పెరిగింది. పిల్లల్లో రోగనిరోధకశక్తి తగ్గటంతో జ్వరాలు, దగ్గు, జలుబు, శ్వాసకోశ ఇబ్బందులు వస్తుంటాయి. సాధ్యమైనంత వరకు చిన్నారులను ఉదయం, సాయంత్రం వేళల్లో బయట తిరగనీయకుండా చూడాలి. చల్లని పదార్థాలైన ఐస్‌క్రీం, ఫ్రిజ్‌లో పెట్టిన ఫ్రూట్ సలాడ్, శీతల పానియాలు దూరంగా ఉంచాలి.

పెరుగుతున్న ముక్కు, గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు

లక్షణాలతో ఆస్పత్రులకు క్యూకడుతున్న బాధితులు

తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త: చలి ప్రభావంతో చిన్నారులు వివిధ అనారోగ్యాల భారినపడి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నెలరోజుల నుంచి జ్వరాలు, జలుబు, దగ్గు, గొంతునొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు,న్యూమోనియా, చర్మ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారు. ఇలాంటి లక్షణాలతో ఉన్న చిన్నారులతో నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులల్లో కిక్కిరిసి పోతున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా దగ్గు, గొంతు నొప్పి,చెవి ఇన్‌ఫెక్షన్లను, న్యూమోనియా,బ్రాంకైటీస్,ఆస్తమాతోపాటు శ్వాసతీసుకోవడానాకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిలోఫర్‌లో కూడా గత పదిరోజుల నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. సాధారణ రోజుల్లో 600వరకు ఓపి ఉంటే అది 1000-1500వరకు ఉంటుంది. కేవలం నిలోఫర్‌మాత్రమే కాకుండా గాంధీ,ఉస్మానియా,ఫీవర్ ఆసుపత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది.చిన్నారుల్లో వ్యాధి నిరోదకశక్తి తక్కువగా ఉండటం వల్ల, టీకాలు సరిగా వేయించకపోవడం వల్ల న్యూమోనియాసమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ఇది ప్రధానంగా పీల్చే గాలి, తాగే నీరు ద్వారా వ్యాధికారక బ్యాక్టీరియా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేరుతుంది. అప్పుడు ఊపిరితిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవయవాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

ఈ జాగ్రత్తలు అవసరం.. ఈకాలంలో పొగమంచు ఎక్కువ.ఫలితంగా గాలిలో కాలుష్యంపైకి పోదు. పిల్లలను బడులకు పంపే ముందు ఉన్నిదుస్తులు, షూ, చేతులకు తొడుగులు,కాళ్లు చేతులకు కప్పి ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు,ఎన్‌ఐసీయూ ఉన్న శిశువులు,అప్పుడే పుట్టిన శిశువుల పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా వారిని తాకకూడదు. గర్భిణులు,అయిదేళ్ల లోపు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయం, సాయంత్రం వేళ్లలో బయటకు తిరగకుండా చూసుకోవాలి. బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు కాళ్లు, చేతులు, ముఖం సబ్బుతో కడుక్కోవడానికి మంచింది. ఒకరి నుంచి మరొకరికి వైరల్ వ్యాధులు సోకకుండా చూసుకోవచ్చు. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేతి రుమాలు ముక్కు,నోటికి అడ్డంగా పెట్టుకోవాలి. మరుగు దొడ్లను వినియోగించాక సబ్బుతో చేతులు కాళ్లు కడుక్కోవాలి. పెంపుడు జంతువులను తాకినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. భోజనం వండే సమయంలో శుభ్రత పాటించాలి. సాధ్యమైనంత వరకు చల్లని పదార్థాలు, పానియాలకు దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు.. పిల్లలు, వృద్ధులు,న్యూమోనియా,స్పైన్‌ఫ్లూ సోకకుండా వ్యాక్సిన్లు తీసుకోవాలి.

అయ్యప్ప స్వామి మహాపడిపూజలో ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్ డివిజన్‌లోని వెంకటేశ్వరనగర్‌లో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ప్రత్యేక పూజల్లో ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి పాల్గొన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు అరికెపూడి గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, రాంచందర్, రామారావు, చంద్రమోహన్‌సాగర్, ఎర్రలక్ష్మయ్య, విద్యాసాగర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వవిప్ గాంధీని సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములు

మతసామరస్యానికి ప్రతీక గ్యార్మి ఉత్సవాలు : ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ

గార్మి ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ప్రభుత్వవిప్ గాంధీ పేర్కొన్నారు.

ప్రకృతి సౌందర్య వైభవం.. రాష్ట్రపతి నిలయం

అల్వాల్, డిసెంబరు 18 ప్రభాతవార్త: ప్రకృతి సౌందర్యం ఔషధ నక్షత్ర ఉద్యానవనాలు నీటి ఫౌంటేన్‌లు దశాబ్దాం నాటి నాటు భావి నిజాం కళా నైపుణ్యతకు రాజ రీవికి చరిత్రకు దర్పణంగా నిలుస్తుంది రాష్ట్రపతి నిలయం. అహ్లాదకరమైన వాతావరణం ప్రతి ఒక్కరిని కట్టిపడేస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. శీతాకాల విడిదికి వచ్చే రాష్ట్రపతులు కుటుంబ సమేతంగా బస చేయడానికి అమితాసక్తిని కనపరుస్తారు.1860లో నిర్మించిన రాజప్రసాదంలో ఎన్నో విశేషాలు వింతలు. నిజాముల నిర్మాణ కౌశలతకు నిలువెత్తు సాక్షం ఇది. భవనం నిర్మాణంలో అప్పటి ఇంజనీరింగ్ నైపుణ్యం అడుగడుగునా కనపడుతుంది. చారిత్రాత్రకమైన భవనాన్ని పౌరులు ప్రతి ఒక్కరూ తిలకించాల్సిన అవసరం ఉంది.

చారిత్రక నేపథ్యం.. 1860 సంవత్సరంలో నిజాం నజీర్ ఉద్ దావ్లా విశ్రాంతి మందిరంగా ప్రస్తుత రాష్ట్రపతి నిలయాన్ని నిర్మాణం చేశారు. అనంతరం బ్రిటీషర్ల రెసిడెంట్‌గా ప్రఖ్యాతి గాంచింది. సైనిక విభాగాలు బొల్లారం పరిసరాలులో కొలువు తీరిన నేపథ్యంలో సైనిక ఉన్నతాధికారులు ప్రధాన ఆవాసంగా మారింది. 1948లో నిజాం స్టేట్ భారతదేశంలో విలీనమైన తరువాత దక్షిణాది రాష్ట్రాలకు రాష్ట్రపతి నిలయంగా వెలుగులోకి వచ్చింది. నిలయంలో ప్రత్యేకంగా దర్బార్ హాల్, డైనింగ్ హాల్, మోర్నింగ్ రూమ్, సినిమా హాల్‌తో పాటుగా మరో ప్రత్యేక ఆకర్షణ డైనింగ్ హాల్. డైనింగ్ హాల్ నుంచి వంట గది వరకు భూగర్భ మార్గం ఉంటుంది. వంట గది నుంచి నేరుగా ఆహార పద్దార్థాలు రాష్ట్రపతి డైనింగ్ హాల్‌కు తీసుకుని వచ్చే మార్గం ఇది. 158 సంవత్సరాలు నాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఈ మార్గం సాక్షంగా నిలుస్తుంది. భవన నిర్మాణం సందర్భంగా ఏర్పాటు చేసిన నాటు భావి ఇప్పటికి సేవలు అందిస్తోంది. భావిలో ఇప్పటికి నీళ్ళు పుష్కలంగా ఉండడం విశేషం. భావిని అప్పట్లో స్విమ్మింగా పూల్‌గా కూడా వాడుకునే వారట.

ఔషధ, నక్షత్ర ఉద్యానవనాలు.. ప్రకృతి ప్రేమికులను మంత్ర ముగ్ధులను చేసే వాతావరణంలో ఔషధ, నక్షత్ర ఉద్యాన వనాలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. భారతీయ ఆయుర్వేద శాస్త్రంలోని 116 ఔషధ మొక్కలకు ప్రత్యక్షంగా ఇక్కడ చూసే అవకాశం ఉంది. 2009 సంవత్సరంలో ఔషధ ఉద్యానవాన్ని ఏర్పాటు చేశారు. సర్వగంధ, కలబంద, సిట్రోనెల్లా, లెమన్ గ్రాస్, కోరియండర్, శ్యాండల్ ఉడ్, రబ్బర్ రోజ్, జాస్మిన్, కల్‌మేగ్, తులసి, ఖస్, జెరి నాయమ్ తదితర ఔషధ మొక్కలు ఉన్నాయి. ఔషధ ఉద్యానవనం వైపు అడుగులు వేసే కొద్ది మొక్కలు సువాసనలు తాకుతూ ఉంటాయి. అరగంట పాటు ఉదా్యన వనంలో సమయాన్ని గడిపినట్లయితే ఔషదాలు సువాశనలకు శరీరంలోని కొన్ని రోగాలు నయం అవుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణా మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రపతి భవన్, నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు సంయుక్తంగా ఔషధ ఉద్యాపవనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ సనాత ధర్మాలు వేధాలులో ఉన్న నక్షత్రాలకు సంబంధించి ఉద్యానవనాన్ని నక్షత్ర వాటిక పేరిట 2015లో అప్పటి రాష్ట్రపతి ప్రణభ్ ముఖర్జీ ప్రారంభించారు. నక్షత్రాలు పేర్లుతో 27రకాల మొక్కలు ఉద్యానవనంలో తిలకించవచ్చు.

ఫ్రూట్ గార్డెన్.. రాష్ట్రపతి నిలయంలోని 35 ఎకరాలులో ఫ్రూట్ గార్డెన్ ఏర్పాటు చేశారు. 4500 రకాలు వివిధ పళ్ళు మొక్కలు ఇక్కడ ఉన్నాయి. మామిడి, సపోట, అమ్లా, జామకాయి, సీతాఫల్, కొబ్బరి మొక్కలు అధికంగా ఫ్రూట్ గార్డెన్‌లో ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఫ్రూట్ గార్డెన్‌లో పండిన పళ్ళను విందులో ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. రాష్ట్రపతి స్వయంగా వాటి రుచిని చూస్తారు. పళ్ళు మొక్కలను ప్రత్యేక శ్రద్ధతో పెంచడం జరుగుతుంది.

నక్షత్ర పార్కు

ప్రకృతి ఒడిలో
బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం

ఉర్రూతలూగించిన సినీ టీవి కళాకారుల కళోత్సవ వార్షికోత్సవం

సభలో ప్రసంగిస్తున్న మామిడిహరికృష్ణ, అనిల్‌కుమార్, రాజశేఖర్, పృథ్వీరాజ్, గోవిందశ్రీనివాస్, ప్రదీప్, పద్మరేఖ, గోంగూరశ్రీనివాస్ తదితర అతిథులు

రవీంద్రభారతి, డిసెంబరు 18 ప్రభాతవార్త : సినిమా, టీవి రంగాలకు కుల, మత, భాష, ప్రాంతీయ బేధాలుండవని, సమాజంలో ప్రజలకు ప్రధానం వినోదమే కాకుండా విజ్ఞానాన్ని కూడా అందించే శక్తి, బాధ్యత ఈ పరిశ్రమలకు ఎంతగానో ఉందని తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఆదివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ మూవీ అండ్ టీవి ఆర్టిస్ట్స్ అసోసియేషన్ దశమ వార్షికోత్సవాన్ని అంతర్జాతీయ ప్రాముఖ్యత కల్గిన జాతీయ రవీంద్రభారతి వేదికపై కన్నులపండువగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ తెర వెనుక నటించే ప్రదర్శనలకంటే అశేష ప్రేక్షక జనసందోహం ముందు వేదికపై ప్రదర్శనలివ్వడం కష్టమైనే ఎంతో ఇష్టం కృషితో అద్భుతంగా ప్రదర్శనలిచ్చారని ప్రశంసిస్తూ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, గోవింద్ శ్రీనివాస్, పృథ్వీరాజ్‌లతోపాటు కార్యవర్గాన్ని, సభ్యులు, కళాకారులను అభినందించారు. సంఘ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు రాజశేఖర్, 30ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్‌లు కొవిడ్ కారణంగా కుదేలైన ఈ పరిశ్రమలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకొని నిలదొక్కుకునేందుకు సంపూర్ణ సహకారమందించాలని, ఆర్టిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎంటిఎయు.ఆర్ ్ వెబ్‌సైట్‌ను తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్‌కుమార్, తెలుగు ఫిలిమ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సిపిఎస్ఎన్.దొర, డా. మామిడి హరికృష్ణ, ప్రశాంత్‌గౌడ్, నటులు ప్రదీప్, గోవింద్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రాము, పద్మరేఖ, కెపి.రెడి, గోంగూర శ్రీనివాస్, మునీంద్రబాబు, కనకదుర్గమ్మ, స్వప్న, మాధురి, రామ్మోహన్, కామేష్‌గౌడ్, రజిని, దశరథ్, ప్రభు, సినీ ఆర్టిస్టులు, సెలబ్రిటీలు తదితర ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. సంఘ 10వ కుటుంబ కళోత్సవంలో పౌరాణిక ఏకపాత్రాభినయాలు, లఘు సాంఘిక నాటకం, కామెడీస్కిట్స్, తంబోలా, మైమ్, మిమిక్రీ, ఆటలు పాటలతో విచ్చేసిన అశేష ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తూ మంత్రముగ్ధులను చేశారు.

పేద ప్రజలకు బిజెపి అంకితం : ఎంపి లక్ష్మణ్

గన్‌ఫౌండ్రి, డిసెంబర్ 18 ప్రభాతవార్త: పేద ప్రజలకు అంకింతమైన పార్టీ బిజెపి అని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మన్ అన్నారు.గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా,దళితమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్‌బిస్వా ఆద్వర్యంలో గత మూడు రోజు చేపట్టిన పాదయాత్ర ముగింపు బహిరంగసభను నేతాజీనగర్‌లో ఏర్పాటు చేశారు.ఈబహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాజ్యసభ్యసభ్యులు డాక్టర్ కె.లక్ష్మన్ హాజరై బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్‌గా డాక్టర్ సురేఖ రెండు సంవత్సరాలపాటు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి పాదయాత్ర చేపట్టడం అభినంద నీయమన్నారు. పార్టీలో దళితమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా చురుకైన నాయకుడిగా గుర్తింపుపొందాడన్నారు.రెండు సంవత్సరాల కాలంలో కార్పొరేటర్ దంపతులు చేసిన అభివృద్ధిని పుస్తక రూపంలో ప్రజల ముందు పెట్టి ఎవరు చేయనటువంటి సాహసాన్ని చేయడం అభినం దనీయమన్నారు. ఇది కార్పొరేటర్లుకు మార్గదర్శకం అవుతుందన్నారు. కష్టపడి డివిజన్‌ల్లో ప్రజలకు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు.అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రికెసిఆర్‌కు రాబోయే రోజుల్లో ప్రజలు తమ ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా బిజెపిఅధ్యక్షులు వి.పాండుయాదవ్, జనరల్ సెక్రటరీ రఘునందన్ యాదవ్, గోషామహల్ నియోజకవర్గం బిజెపి నాయకులు జ్ఞానేశ్వర్, రాకేష్, కిషోర్, వివేక్, అరవింద్, రంజిత్‌కుమార్, నిర్మల్ రాజ్, పరమేశ్వరి బాబురావు,ఉమామహేశ్వరి,నితిన్‌నందేకర్, రాణిలతో పాటువందలాదిమంది బిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

బహిరంగసభలో పాల్గొన్ని మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్‌కె.లక్ష్మన్

ఖాళీగా ఉన్న వ్యాయామ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

తెలంగాణ నిరుద్యోగ, ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా

మద్దతు తెలిపిన ఆమ్ ఆద్మీ, లోక్‌సత్తా నాయకులు

ధర్నాచౌక్, డిసెంబర్ 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణ య్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ నిరుద్యోగ మరియు ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పి.ఈ. టీ, పి.డి పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వ హించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై కృష్ణయ్య మాట్లాడు తూ వ్యాయామ విద్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయని ఆరోపించారు. ఒలింపిక్స్‌లో మన దేశం వెనుకబడటానికి కారణం వ్యాయామ విద్యపై ప్రభుత్వాలు దృష్టి పెట్టకపోవటమేనని అన్నారు. శరీరానికి వ్యాయామం లేకపోవటం వల్లనే నేడు చిన్న వయ సులోనే బీపీ, మధుమేహం, గుండెజబ్బులు వంటి వాటి బారిన పడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం తినండి, తాగండి అనే విధంగా వ్యవహరిస్తోంది తప్ప యోగా చేయండి, వ్యాయామం చేయండి, ఆరోగ్యాలను కాపాడుకోండని చెప్పటం లేదని అన్నారు. వ్యాయామాన్ని ప్రోత్సహిస్తేనే విద్యార్థులు విద్యలో ముందుంటారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో, యూనివర్సిటీలలో మొత్తం 22,600 పీఈటీ, పీడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు. తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చ రించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ముషీరాబాద్ నాయకురాలు ఇందిరాశోభన్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాయామం ఉంటేనే మానసిక, శారీరక ఆరోగ్యం బాగుండి, విద్యలో రాణిస్తారని, అటువంటి వ్యాయామం విద్యార్థులకు లేకుండా చేయటం దుర్మార్గమని విమర్శించారు. పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు లేకుం డా చేస్తూ పేద విద్యార్థుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి తన ఇంట్లో, తన ఫామ్ హౌస్‌లలో మాత్రం జిమ్‌లు పెట్టుకున్నారని ఆరోపించారు. తక్షణమే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వ్యా యామ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టియూపిఈటిఏ అధ్యక్షులు మాదగోని సైదులు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, టియూపిఈటీఏ నాయకులు యాదగిరి, ఆంజనేయులు, గురు, ఎం.రాజు, లక్ష్మణ్, శ్రీని వాస్, సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు.

మహాధర్నాలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అప్జల్‌గంజ్, డిసెంబర్ 18ప్రభాతవార్త:శివలాల్ ఎడ్యుకేషన్ సొసైటి ఆద్వర్యంలో రిలయన్స్ హైటెక్ స్కూల్,శివలాల్‌నగర్,జియాగూడ, రహింపురా,తాళ్లగడ్డలలో 2022 సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.లాల్ బహదూర్‌ప్లే గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్‌డైరెక్టర్ ఠాకూర్ దేవేందర్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు మన సంస్కృతి పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ ఠాకూర్ జితేందర్‌సింగ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యతోపాటు సంస్కృతి,సంప్రదాయాలను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. మాజీ పార్లమెంట్‌సభ్యులు ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్, లాలాసింగ్, శశికళ, సయ్యద్‌హసన్, టిపిసిసి కార్యదర్శి ప్రేమ్‌లాల్ పాల్గొన్ని ప్రసంగించారు. ఈకార్యక్ర మంలో ఠాకూర్‌నితిన్‌సింగ్, చంద్రశేఖర్, సంతోష్‌సింగ్, మల్లేష్‌యాదవ్, సుధీర్‌సింగ్, మనోజ్ సింగ్, అజయ్‌సింగ్ లతోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

అప్జల్‌గంజ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. చుడీబజార్ హరిజన సేవక్ మండలి కమిటి ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆద్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిశారు.చుడీబజార్ హరిజన సేవక్ భవనంపై అదనపు భవనం నిర్మాణం కోసం మంత్రి తలసానికి విన్నవించగా అందుకు స్పందించి అదనపు భవనం కోసం జోనల్‌కమీషనర్ రవికిరణ్‌కు ఆదేశాలు జారీ చేయగా, భవనం నిర్మాణం కోసం అంచనాలు రూపొందించి,నిధులను కేటాయిం చారు. పనుల పురోగతి కోసం కమిటి సభ్యులను వెంటబెట్టుకుని ఆనంద్‌కుమార్‌గౌడ్ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెళ్లగా,అందుకు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోహిందీనగర్ స్పోర్ట్‌కాంప్లెక్స్, బేగంబజార్ చేపలమార్కెట్ నిర్మాణం,కేర్‌ఆసుపత్రి ప్రక్కనే ఉన్న డబుల్ నిర్మాణం పనులతోపాటు అనేక అభివృద్ధి పనులు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు జరుగుతున్నట్లు చెప్పారు. మంత్రిని కలిసినవారిలో టిఆర్ఎస్ జాంబాగ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.నందుకుమార్,హరిజనసేవక్‌మండలిప్రతినిధులు ఎం.కృష్ణ, ఎం.ధర్మేందర్, ఎం.గోవర్దన్, దేవేందర్, కిషోర్, ఎస్.సంజయ్, నాగేశ్వర్‌రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తలసాని కలిసినటిఆర్ఎస్ నాయకులు
ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, నందుకుమార్‌లు

దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కోసమే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం

చిక్కడపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త: దేశ అభ్యున్నతిలో భాగం పంచుకోవాలనే సంకల్పంతో సిఎం కెసిఆర్ భారతీయ రాష్ట్ర సమితిగా మార్చారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ముషీరాబాద్ డ్రైవర్స్ అసొసియేషన్ ప్రతినిధులు ఎన్.రామారావు, ఆర్.శ్రీనివాస్, జి.ప్రసాద్, పండునాయక్, సారయ్య, ఎల్లయ్య, పిపై.రాజు, దాయకర్ తదితరులు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాను కలిసి అభినందించారు.

జాతీయ సెమినార్‌కు అంబేడ్కర్

యూనివర్సిటీ ప్రతినిధులు

సదస్సుకు హాజరైన మహేశ్వర్‌గౌడ్, కిశోర్‌బాబు, రాజశేఖర్

హైదరాబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త: గతమూడు రోజులుగా బీహార్ రాష్ట్రంలోని లలిత్ నారాయణ్ మహిళా యూనివర్సిటీలో జరుగుతున్న ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ఫడరేషన్ జాతీయ స్థాయి సెమినార్‌కు నగరంలోని డాక్టర్ బిఆర్ అబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి ముగ్గురు ప్రతినిధులు హాజరయ్యారు. అంబేడ్కర్ యూనివర్సిటీ నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు జి.మహేశ్వర్‌గౌడ్ టిఓఎస్ఏ అధ్యక్షులు కిశోర్‌బాబు, జనరల్ సెక్రటరీ కెటి రాజశేఖర్‌లు పాల్గొన్నారు.ఈసదస్సులో నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీమీద విస్తృతమైన చర్చ జరిగిందని మహేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు.

ముగ్ధమనోహరం కూచిపూడి నృత్యం

రవీంద్రభారతి, డిసెంబరు 18 ప్రభాతవార్త : త్రిష్ణ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో ప్రముఖ నర్తకీమణి, నాట్యగురువు డా. అలేఖ్య పుంజాల శిష్యురాలు సంగి రెడ్డి అంజనిశ్రీత కూచిపూడి నృత్యప్రదర్శన నేత్రపర్వం, ముగ్ధమనోహరంగా సాగింది. కామర్స్‌లో పీజిచేసి చార్టర్డ్ అకౌంటెన్సీ చేస్తున్న అంజని భారత శాస్త్రీయ కళలపట్ల ఆసక్తి, మమకారంతో గత 15ఏళ్లుగా గురువు అలేఖ్య వద్ద కూచిపూడి శిక్షణపొంది నేడు రంగప్రవేశంలోనే అద్భుత నృత్యప్రదర్శనతో అశేషప్రేక్షకులను మంత్రముగ్ధులను కావించింది. శ్రీత నృత్యప్రదర్శనను ముందుగా శ్రీమహాగణపతే సురపతే అంశంతో ప్రారంభించి శ్రీత్యాగరాజ కృతి సదామదిన అంశాన్ని శృతి లయబద్

పోలీసులతో సమావేశమైన ఎస్ఐ అబ్దుల్ హయ్యుం

విధులను సక్రమంగా నిర్వహించాలి

ఎస్ఐ అబ్దుల్ హయ్యుం సిబ్బందికి సూచన

చేవెళ్ళ,డిసెంబర్ 18,ప్రభాతవార్త : పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని చేవెళ్ల సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ హయ్యుం చేవెళ్ల ఎస్ఐ అబ్దుల్ హయ్యుం సూచించారు. అదివారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎస్ఐ అబ్దుల్ హయ్యుం మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఒక్కరితో మర్యాద పర్వకంగా నడుచుకోవాలన్నారు. ప్రజల పిర్యాదలును స్వీకరించి తగు చర్యలు తీసుకునే విధంగా సిబ్బంది సహకరించాలన్నారు.పోలిస్ స్టేషన్‌లోని తమకు కెటాయించిన విధులను నిర్లక్ష్యం చేయకండా ఉన్నతాధికారుల అదేశాలను పాటించాలన్నారు. పోలీసు స్టెషన్‌కు వచ్చిన వారందిరి ముందుగా కుర్చోపెట్టి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పిర్యాదులు తీసుకోవాలన్నారు. పోలీసులు తమ విధలును నిర్వక్షం చేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు కానిస్టేబుల్‌లు సురేష్,రమేష్,ఆనుషా, విద్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నిమ్మల నర్సింహ గౌడ్ అంత్యక్రియలకు గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, దయ్యాల ఆంజనేయులు, స్థానిక గ్రామ నాయకుడు కట్ట నగేశ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా అసోసియేషన్ ఎన్నికలు

ఓటింగ్ సందర్భంగా పోలింగ్ బూత్ బయట ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్18, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. టౌన్‌షిప్‌లో ప్రతి ప్లాట్‌కు ఒకటి చొప్పున మొత్తం 2080 మంది ఓటర్లు ఉండగా అందులో అర్హత కల్గిన ఓటర్లు దాదాపు 1310 వరకు ఉన్నారు. ఇందులో 571 మంది ఓటర్లు (44 శాతం) ఓటింగ్‌లో పాల్గొన్నట్లు ఎన్నికల నిర్వహకులు తెలిపారు. సొసైటీ అధ్యక్ష ఎన్నికల బరిలో స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు, ప్రస్తుత కమిటీలో సొసైటీ ఉపాధ్యక్షుడిగా ఉన్న బి.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్ష పదవి కొరకు ఎన్నికల బరిలో నిలిచారు. ఇరువురు మధ్య గత వారం రోజులుగా ప్రచారం హోరెత్తించారు. ఇరువురి తరపున వారి అనూయులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి మద్దతు కూడగట్టానికి యత్నించారు. వీరితో పాటు మరో 11 మంది సభ్యులు ఇరువర్గాల వైపు ఎన్నికల బరిలో అసోసియేషన్ ఉపాధ్యక్ష పదవి, సెక్రటరీ, కోశాధికారితో పాటు కార్య వర్గ సభ్యులుగా ఎన్నికల బరిలో నిలిచారు. ఎన్నికల ఓటింగ్ కౌంటింగ్ ఫలితాలు వెలువడాల్సి ఉంది.

ఎంబిబిఎస్ సీటు పొందడం అభినందనీయం

డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

కుల్కచర్ల:డిసెంబర్ 16,ప్రభాతవార్త; ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటు పొందడం అభినందనీయమని డిసిసిబి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు.ఆదివారం కుల్కచర్ల మండల పరిదిలోని బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సొర్ల వెంకటయ్య కూతురు శిరీష ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటు పొందిన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం తన విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సౌకర్యాలు లేని మారుమూల గ్రామంలో పుట్టినా కష్టపడి చదివి ఉన్నత స్థానాకి చేరుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. చదువుల తల్లికి పేదరికం అడ్డుకాదని ఆమెకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు.ప్రస్తుత పరిస్థితిలో ఎంబిబిఎస్ చదవడం ఖర్చుతో కూడుకున్నదని డబ్బున్న వాళ్లే మెడిసిన్ చదువగలరు అనే వాక్యాల్ని మారుస్తూ కష్టపడుతూ ఇష్టపడి చదివితే ఏదైనా సాద్యం అని శిరీష నిరూపించిందని ఆయన అభినం దించారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యాలను సాదించి కన్నవాళ్లకు,ఊరికి మంచిపేరు తీసు కువచ్చి తమ తోటి పేదవారికి సహకారం అందించాలని ఆయన కోరారు. జడ్పిటిసి రాందాస్‌నాయక్,స్థానిక సర్పంచ్ అంజిలయ్య,ఎంపిటిసి రాంలాల్, మొగులయ్య, మేగ్యనా యక్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక

శామీర్‌పేట, డిసెంబరు 18, ప్రభాతవార్త

హకీంపేట్‌లోని తెలంగాణ స్పోర్ట్సు స్కూల్‌లో ప్రాంగణంలో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసిషియేషన్ నూతన కమిటీ కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్సు స్కూల్‌లో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసిషియేషన్ సర్వసభ్య సమావేశం జరిగి ఆ తరువాత జిల్లా నూతన కమిటీని పిఇటిలు, క్రీడాకారులు పాల్గొని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసిషియేషన్ అధ్యక్షులుగా ఆర్.ప్రభుకుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎస్.రాజు, లవకుమార్‌గౌడ్, ప్రశాంత్, డి.అశోక్‌కుమార్, కార్యదర్శిగా బిఇ స్టాన్లీ జోన్స్, జాయింట్ సెక్రటరీలుగా ప్రభుదాస్, ఎస్.వరలక్ష్మి, వీరశేఖర్, దాయల్, కోశాధికారిగ కె.రాజశేఖర్, కార్యవర్గసభ్యులుగా బి.శేఖర్, రాజేశ్, భావనజోషి, సురేందర్, నరేష్, టివి సునీతలు ఎన్నికయ్యారు. అదే విధంగ సెలక్షన్ కమిటీకి కె.రాజశేఖర్, శేఖర్, ప్రశాంత్, డి.అశోక్‌కుమార్,దాయల్, టెక్నికల్ కమిటీలో అశోక్‌కుమార్, దాయల్, ఛీఫ్ కోచ్‌గ ప్రశాంత్, నిర్వాహణ ఆర్గనైజర్‌గ ఓవర్‌ఆల్‌గ కె.రాజశేఖర్ వ్యవరించనున్నారు. జిల్లాకు ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్ష,కార్యదర్శిలను పలువురు సన్మానించి అభినందించారు. పిఇటిలు, క్రీడాకారులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

కొడంగల్,డిసెంబర్ 18ప్రభాతవార్త

మహబుబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు టీటీడీ బోర్డు సభ్యులు మన్నె జీవన్‌రెడ్డిలను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరామర్శించారు.ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు టీటీడీ బోర్డు సభ్యులు మన్నె జీవన్‌రెడ్డి తండ్రీ మన్నె వెంకట్‌రాంరెడ్డి మృతిపట్ల ఎమ్మెల్యే సంతాపం తెలిపారు.ఆదివారం నవాబ్‌పేట్ మండలంలోని గురుకుంటలోని వారి స్వగృహానికి చేరుకొని దివంగత మన్నె వెంకట్‌రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా భాస్కర్‌యాదవ్

మేడ్చల్, డిసెంబర్ 18. ప్రభాతవార్త ః మేడ్చల్‌కు చెందిన ఉద్యమకారుడు భాస్కర్‌యాదవ్ మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఎన్నికయ్యాడు. ఆదివారం ఆయనకు మంత్రులు నిరంజన్‌రెడ్డి, మల్లారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా భాస్కర్‌యాదవ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఈ పదవి దక్కడం అనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రులు మల్లారెడ్డి, హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజుకు రుణపడి ఉంటానని అన్నాడు. నాపూఐ నమ్మకంతో కట్టబెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్థించి ప్రభుత్వానికి మరింత గుర్తింపు తెచ్చే విదంగా తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నాడు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ పాల్గొన్నాడు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

అల్పాహారాన్ని అందజేస్తున్న కౌన్సిలర్ సరస్వతి మోహన్‌రెడ్డి

మేడ్చల్, డిసెంబర్ 18. ప్రభాతవార్త ః ప్రతి రోజు కాయకష్టం చేసి పేదప్రజలు ఒక్కపూటనైనా పౌష్టికాహారం తీసుకునేలా చేయడానికి లయన్స్ క్లబ్ యువ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నారు. అందులో బాగంగా ఆదివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో నిరుపేదలకు పౌష్టికా హరంతో కూడిన అల్పాహారాన్ని అందించారు. సుమారు 400 మందికి ఈ ఆహారాన్ని అందించినట్లు నిర్వహకులు తెలిపారు. ప్రోటీన్స్‌తోన కూడిన అహారంపై పేదలకు అవగాహన కల్పించడానికి నెలనెల ఇలాంటి కార్యక్రమాన్ని చేపడుతున్నామని, పేదలు ఒక్కపూటనైన పౌష్టికాహరం తీసుకునే విదంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సరస్వతి మోహన్‌రెడ్డి పాల్గొని ఆహారాన్ని అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ తులసి, డాక్టర్ ఆపేక్ష, భార్గవ్, బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

యువనాయకుని గృహప్రవేశానికి హాజరైన వీర్లపల్లి శంకర్

కొత్తూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నూతనంగా నిర్మించిన ఇంటిలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అందుకు భగవంతుడు అన్ని విధాలుగా దీవించి ఆశీర్వాదించాలని వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి, దామోదర్‌రెడ్డి, మామిడి ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బ్రేకులు ఫెయిల్ అయి కారును ఢీ కొట్టబోయిన బస్సు

చాకచక్యంగా వ్యవహరించి బస్సును నిలిపివేసిన డ్రైవర్

ఆర్‌టిసిపై ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

ఫేయిల్ అయిన బస్సు దగ్గర ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

పెద్దేముల్, డిసెంబరు 18, ప్రభాతవార్త: ఆర్‌టిసి బస్సులలో ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరండి అని ఆర్‌టిసి అధికారులు నినాదాలకు సరిపోతున్నారు. కాని ఇటివల జరుగుతున్న పరిణామాలు చూసి ఆర్‌టిసి బస్సులలో ప్రయాణించడానికి ప్రయాణికులు భయపడుతున్నారు. కాలం చెల్లిన బస్సులను నడిపిస్తుండటంతో ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో, ఏ బస్సు బ్రేకులు ఫెయిలైతాయోనని జనాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇటివల అనంతగిరి ఘాట్‌పై కూడా బ్రేకులు ఫేయిలైన విషయము మరువకముందే మరో బస్సుకు కూడా బ్రేకులు ఫేయిల్ అయిన సంఘటన చోటు చేసుకుంది. తాండూరు డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు ఆదివారం ఉదయం హైద్రాబాద్‌కు బయలుదేరింది. మార్గమధ్యలో పెద్దేముల్ మండలంలోని మన్‌సాన్‌పల్లి సమీపంలోకి రాగానే బ్రేకులు ఫెయిలయ్యాయి. అటునుంటి ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టబోయింది. డ్రైవర్ చాకచక్యంగా గేర్లు మారుస్తు బస్సును పక్కకు నిలిపివేసాడు, ప్రమాదాన్ని నివారించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సుమారు 45 నిమిషాలు గడిచిన వేరే బస్సు రాకపోవడంతో ప్రయాణికులు, చిన్నారులు అవస్థలు పడ్డారు. ఇది కాకుండా 15 రోజుల క్రితం తాండూరు డిపోకు చెందిన డీలక్స్ బస్సు అనంతగిరి దేవాలయ సమీపంలో ఆగిపోయింది. డ్రైవర్ ఎంత ప్రయత్నించిన బస్సు స్టార్ట్ కాలేదు. ప్రయాణికులంతా కలిసి తోయడంతో బస్సు స్టార్ట్ అయింది. అయితే అనంతగిరి ఘాట్ ఎక్కెటప్పుడు బస్సు ఫెయిలైతే పరిస్థితి ఏలా ఉండేదోనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తంచేశారు. ఇలా కాలంచెల్లిన బస్సులను నడిపిస్తు ప్రయాణికుల సమయాన్ని వృథా చేయడమే కాకుండా ఎక్కడ ఏ ప్రమాదాలు సంభవిస్తాయో అని ఆర్‌టిసిపై మండిపడుతున్నారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

శామీర్‌పేట, డిసెంబరు 18, ప్రభాతవార్త

ఇంటి నుంచి ఆడుకోవటానికి వెళ్లిన బాలుడు చెరువులో పడి మృతి చెందారు. తూంకుంటలోని బంతికుంట చెరువులో ఈత కోసం స్నేహితులతో కలిసి వెళ్లిన ఓ బాలుడు ఈత రాకపోవటంతో నీటిలో మునిగి మృతిచెందాడు. ఆదివారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల, శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రకు చెందిన తమ్ముల మురళిమోహన్ గత పదేళ్ల కిందట తూంకుంటకు బతుకుదెరువు కోసం వచ్చి సెక్యూరిటీ గార్డ్‌గ పనిచేస్తున్నారు. అతనికి ఇద్దరు సంతానం. కూతురు సాయిహర్షిత, కుమారుడు చరణ్‌లీలా ప్రసాద్ (10) ఉన్నారు. తూంకుంటలోని ప్రాథమిక పాఠశాలలో చరణ్‌లీలప్రసాద్ 4వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావటంతో ఇంటి నుంచి 11గంటల సమయంలో బయటకు ఆడుకోవటానికి వెళ్లినట్లు తండ్రి మురళీమోహన్ పేర్కొన్నారు. అయితే సాయంత్రం 4గంటల సమయంలో ఓ బాలుడు విచ్చేసి మీ కొడుకు చెరువులో పడినట్లు సమాచారం అందించినట్లు వెంటనే వెళ్లి చూడగ చెరువు ఒడ్డున పడుకోబెట్టి ఉన్నట్లు, ఎలా జరిగిందని స్థానికులను అడగగా స్నేహితులతో కలిసి చెరువులో నీటిలోకి ఈతకు వెళ్లినట్లు తెలిపారు. అయితే స్థానికులు చూడ ఆ బాలుడిని చెరువులో నుంచి తీసి ఒడ్డున పడుకోబెట్టటంతో వెంటనే కొడుకు బ్రతుకుతాడన్న ఆశతో మెడిసిటీ హాస్పిటల్‌కు చరణ్‌లీలప్రసాద్‌ను తీసుకవెళ్లగ డాక్టర్ పరిశీలించి ఆ బాలుడు మృతిచెందినట్లు నిర్ధారించినట్లు మృతుని తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చెరువులోకి దిగి ఈత రాక ఊపిరిఆడక మృతిచెంది ఉండవచ్చని ఈ విషయంలో మాత్రం విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆ బాలుని తండ్రి పోలీసులను కోరారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జ్ఞానం వైపు నడవడం అత్యున్నతమార్గం అంబేద్కరిజం

ఘట్‌కేసర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 88వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రవాస భారతీయుడు సోము విజయ్‌కుమార్, డాక్టర్ సోము ప్రతిభ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎర్రబెల్లి క్రాంతికుమార్, ఎర్రబెల్లి సాహితిలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగ పుస్తకాలను వారికి పంపిణీ చేశారు. గురు ఘాసిదాస్ 266వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విజయ్‌కుమార్ పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అరుణ్‌కుమార్ గురు ఘాసిదాస్ జీవిత చరిత్రను తెలియజేశారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాస్, బండారు రాందాస్, ఇరిటం శ్రీనివాస్, నల్లగారి నర్సింహ్మ, మీసాల రాజేశ్‌కుమార్, నవీన్‌కుమార్, అనిల్‌కుమార్, అంజయ్య, రూపేశ్‌కుమార్, సంజయ్‌కుమార్, వెంకటేశ్వరరావు, భరత్‌కుమార్, సచిన్, కేతన్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

ఘనంగా బొడ్రాయి పున:ప్రతిష్ట

మేడ్చల్, డిసెంబర్ 18. ప్రభాతవార్త ః మేడ్చల్ పట్టణంలో ఆదివారం బొడ్డురాయి పున:ప్రతిష్ట అంగరంగవైభవంగా జరిగింది. ప్రతిష్ట కార్యక్రమంలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు ఎల్లవేలలా సుఖసంతోషాలతో ఉండే విదంగా భగవంతుడు కాపాడాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. కలిసికట్టుగా ప్రతి ఒక్కరు పండుగను జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం నుంచి వేద పండితులు మంత్రోత్సవాలతో ప్రత్యేక పూజలు జరిపి ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం మహిళలు ఇంటి నుంచి బోనాలతో ఊరేగింపు నిర్వహించి బొడ్డురాయి వద్ద ప్రదక్షణలు చేసి నైవేద్యం సమర్పించారు. ఉత్సవంతో పట్టణం కోలాహలంగా మారింది, కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా రెడ్డి శ్రీనివాస్

ఎమ్మెల్యే చేతులమీదుగా నియామకపు పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

కొడంగల్,డిసెంబర్ 18ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అధికార ప్రతినిధిగా రెడ్డి శ్రీనివాస్ నియమితులైయ్యారు.ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని అందుకున్నారు.దౌల్తాబాద్ మండలంలోని గోకఫసలబాద్ గ్రామానికి చెందిన రెడ్డి శ్రీనివాస్(ఉస్మానియా విద్యార్ది నాయకుడు) ఇటీవలే కాంగ్రేస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వరిస్తు పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,సర్పంచ్‌లు చాంద్‌పాషా, శంకర్‌నాయక్, నాయకులు టీటీ.రామునాయక్,మార్కెట్ కమిటీ సభ్యులు అహ్మద్ పాషాతో పాటు బీఆర్ఎస్ యువజన విభాగం ప్రసిడెంట్ నరేష్‌గౌడ్ తదితరులున్నారు.

ఈదమ్మ గుడి పునర్నిర్మాణానికి శంఖుస్థాపన

ఆలయ పునర్నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేస్తున్న దృశ్యం

యాచారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో రజకుల కుల దైవం ఈదమ్మ గుడి పునర్నిర్మాణ పనులకు ఆదివారం మాజీ సర్పంచ్, రాజునాయక్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దేవాలయాలు మానసిక వికాస కేంద్రాలని, దైవభక్తితోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం గ్రామస్తులు, కుల పెద్దలు మాట్లాడుతూ తన స్వంత నిధులతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన రాజునాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్‌రెడ్డి, కొండాపురం శ్రీశైలం, నిట్టి బీరప్ప, రజక సంఘం నాయకులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాల్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక దృశ్యం

యాచారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని మాల్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్మ మహేష్ మాదిగ పాల్గొని నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామశాఖ అధ్యక్షులుగా చిన్నోళ్ల యాదయ్య, ఉపాధ్యక్షులుగా చిన్నోళ్ల శ్రీశైలం, కార్యదర్శిగా పెద్దల రమేష్, కోశాధికారిగా నల్లవెల్లి లక్ష్మయ్య, ప్రచార కార్య దర్శిగా చిన్నోళ్ల సంజీవ, కార్యవర్గ సభ్యులుగా కృష్ణయ్య, శివ, మాజీ సర్పంచ్ చిన్నోళ్ల జహంగీర్, గడ్డమీద మదార్ తదితరులను ఎన్నుకున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి : సుధాకర్

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

యాచారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బలోపేతం, సంక్షేమ పథకాలపై ప్రచారం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహణ కల్పిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ బాలరాజు, గడల నారాయణ, యంజాల యాదయ్య, ముచ్చర్ల వెంకటరమణ, కందికంటి రాందాసు, గౌర శేఖర్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

యాచారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని, సేవాగుణాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన వంశీ – శిరీషల వివాహానికి పూర్తి ఆర్థిక సహాయం అందజేసి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిరుపేదలకు చేసే సహాయంలో ఉన్నటువంటి తృప్తి, ఆనందం ఇంకెందులో లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నర్సింహ్మారెడ్డికి ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటీసీ

ఉద్యమకారుడు నరసింహ్మారెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తాం

జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

షాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : అనారోగ్య పరిస్థితులతో హఠత్మరణానికి గురైన తెలంగాణ ఉద్యమకారుడు మంచాని నర్సింహ్మారెడ్డి కుటుంబానికి షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అండగా నిలిచారు. ఆదివారం నర్సింహ్మారెడ్డి స్వగ్రామం కుమ్మరిగూడకు వెళ్లి ఆయన కుటుంబాన్ని మరొకసారి పలుకరించారు. ఈసందర్భంగా రూ.20వేల నగదును నర్సింహ్మారెడ్డి భార్య అరుంధతి, కుమారులు రాఘవేందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డిలకు అందించారు. బ్రిటన్‌లో ఉన్నత విద్యనభ్యసిస్తున్న రాఘవేందర్‌రెడ్డికి బాగోగులు వాకబు చేసి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తాము అండగా నిలుస్తామన్నారు. అవసరమైతే మరో మారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి ఇంకా ఏదైన సహకారం అందిస్తామని తెలిపారు. అధికారులతో చర్చించి రైతుబీమా తదితర సహాయం వెంటనే అందేలా చూస్తామని అవినాష్‌రెడ్డి వెల్లడించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్

ఘనంగా పాండురంగస్వామి ప్రతిష్ట మహా కుంబాభిషేక మహోత్సవం

ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌కాలనీలో శ్రీశ్రీశ్రీ సాంగ సపరివార సమేత పాండురంగస్వామి వారి ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈవేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయాల అభివృద్ధిలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. పాండురంగస్వామి వారి కరుణ ప్రజలందరిపై ఉండాలని అభిలషించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 18 ప్రభాతవార్త : పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి చైర్మన్ ఆర్తి సంపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ముప్పై బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులలో బ్యాచ్‌కు ఒకరిని ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్తి సంపతి మాట్లాడుతూ తమ ఇనిస్టిట్యూట్‌లో సుమారు 4500 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారన్నారు. పూర్వ విద్యార్థులందరూ తమ అనుభవాలను పంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. సైంటిస్ట్ డా.మురళీధర్‌ఆచార్య మాట్లాడుతూ ఆధునిక కాలానికి అనుగుణంగా ఎలా ముందుకు వెళ్ళాలో సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అమితంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ డా.శైలేష్‌సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డా.ఎస్‌వి. రమణరావు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి: బిషప్ భాస్కర్

అడ్డగుట్ట,డిసెంబర్ 18 ప్రభాతవార్త: క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని భారత క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు బిషప్ భాస్కర్ ముల్కల తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21న ఎల్బీనస్టేడియంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు ఫాస్టర్లు, ఫాదర్లు, బిషప్‌లు ఇండిపెండెంట్ చర్చిల ప్రతినిధులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు నోవా,ప్రభుకుమార్, ప్రకాశ్ రావ్, షోబ్ జెరుసలేమ్ మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరయ్య బస్తీ అభివృద్ధికి నిరంతరం కృషి

3వ వార్డు ఉత్తరయ్య బస్తీలో టాయిలెట్స్ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట,డిసెంబర్ 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డు ఉత్తరయ్య బస్తీలో నివాసం ఉంటున్న వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని శ్రీగణేష్ పౌండేషన్ వ్యవస్తాపక చైర్మన్ ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఉత్తరయ్య బస్తీలో తన సొంత నిధులతో 10 టాయిలెట్స్, బాత్‌రూమ్‌ల నిర్మాణానికి నిర్మాణాకి ఆర్థిక సహాయ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉత్తరయ్య బస్తీకి మరుగు గొడ్లు నిర్మించడంలో ఎవరు సహకరించకపోవడంతో తన సొంత నిధులతో బాత్‌రూమ్‌లు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్. ప్రతినిధులు రంగయ్య, మాధవి, రజినీ, చిట్టెమ్మ, వెంకటలక్ష్మి, పార్వతమ్మ, లక్ష్మి, రవి, బిక్షపతి పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ పున: ప్రతిష్ఠాపన

కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయం కమిటీ ప్రతినిధులు వెంకటాచలం, ఆనంద్ గుప్తా తదితరులు

చార్మినార్, డిసెంబరు 18 ప్రభాతవార్త : దూద్‌బౌలిలోని శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో ఆదివారం విగ్రహ పున: ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తమిళినాడులోని మహాబలేశ్వరంలో తయారైన అమ్మవారి విగ్రహాన్ని శ్రీ మాత నిర్మాణనంద యోగ భారతి పున: ప్రతిష్ఠాపన చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్,విజయ్ కుమార్ అగర్వాల్,ఆలయ నిర్వాహకులు వెంకటాచలం, దోరేటి ఆనంద్ గుప్తా, వలబోజు శ్రీనివాస చారి,కట్ట అనిల్ కుమార్, అరవింద్ కుమార్ శశిరాజ్‌లు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ హాయాంలో ఆదర్శవంతంగా కాలనీలు

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద్

ఎమ్మెల్యే వివేకానంద్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 18 ప్రభాతవార్త : గాజుల రామారం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డినగర్ కాలనీ ఫేజ్-1లో నూతనంగా చేపడుతున్న కమ్యూనిటీహాల్, ఆలయం, సిసిరోడ్డు నిర్మాణ పనులను అదివారం ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో అభివృద్ధి నోచుకొని కాలనీలను అన్ని రంగాల్లో నేడు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కాలనీలను అభివృద్ధి చేసేందుకు అవసరమయ్యే నిధులకు వెనుకాడబోమన్నారు. భవిష్యత్తు జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే ట్రాఫిక్, మంచినీరు, డ్రైనేజీ తదితర సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రషీద్‌బైగ్, కస్తూరి బాల్‌రాజ్, ఫాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్‌యాదవ్, నవాబ్, మసూద్, ముసాఖాన్, సింగారం మల్లేష్, కాలనీ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ సుబ్బిరామిరెడ్డి, జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ పద్మగిరి, ట్రెజరర్ రమణ, జాయింట్ సెక్రటరీ శివరాజ్, సజ్జా వెంకటేశ్వరరావు, తునికి రమేష్, నాగ మల్లేష్, నారాయణ నాయుడు, పాల్గొన్నారు.

కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి

ఎమ్మెల్యే సాయన్న

రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 18 ప్రభాతవార్త: ప్రజలు పండగలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి కేసిఆర్ అన్ని మతాల వారిని సమానంగా ప్రోత్సహిస్తూ పండగలకు ప్రభుత్వం ద్వారా గిఫ్ట్ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయమని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. ఆదివారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో పేద క్రిస్టియన్‌లకు ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా గిఫ్ట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్నికులాలను, మతాల వారిని సమానంగా గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్.జిహెచ్ఎంసి మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, సి.సంతోష్ యాదవ్, బత్తుల నారాయణ, బాబయ్య యాదవ్, పిట్ల నాగేశ్, బస్తీ పెద్దలు, నాగినేని సరిత, పి.యేసుదాస్, భాస్కర్ ముదిరాజ్, సంతోష్, పరశరామ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వీ ఫర్ ఉమెన్ వార్షికోత్సవం

అనాథ వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం ఏర్పాటు

వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న డాక్టర్లు

హైదరాబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త: మనతోటి మనుషులు ఎందరికో మన అవసరం ఉంది. అనునిత్యం వాళ్లకు అండగా లేకపోయినా, మేమున్నామనే ధైర్యం అప్పుడప్పుడు ఇస్తూ, కష్టం వస్తే మేము వస్తాం అనే ధైర్యాన్ని ఇస్తూ ఉండటమే తమ లక్ష్యమని వీ ఫర్ ఉమెన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు డా.ప్రతిభా లక్ష్మీ అన్నారు. ఈమేరకు ఆదివారం రెండోవార్షికోత్సవాన్ని పురస్తరించుకుని బోడుప్పల్ భారత మాత అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, బిపి, షుగర్ పరీక్షలు చేసి..అనంతరం వారికి భోజనానికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈసందర్భంగా ప్రతిభాలక్ష్మీ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం మొదలుపెట్టిన తమ సంస్థ మహిళల్లో అరోగ్యం గురించి అవగాహన, అమ్మాయిల్లో విద్యా అవశ్యకతను తెలియజేస్తూ ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్య ఆగిపోకుండా ఆర్థిక సహాయం అందిస్తూ ముందుకుసాగుతుందన్నారు. అలాగే కొవిడ్ సమయంలో పేదలకు వంటసరుకులు, గోదావారి వరదల్లో మునిగిపోయిన గ్రామాలకు వెళ్ళి వైద్యశిభిరాలు పెట్టి మందులు అందజేశామన్నారు వివిధ రంగాలల్లో మెరుగైన ప్రతిభ కనబర్చిన మహిళలను సన్మానిస్తూ,మహిళల్లో అత్యధికంగా ఉన్న రొమ్ము క్యాన్సర్ గూర్చి అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు విజయలక్ష్మీ, ప్రతినిధులు డా.విజయలక్ష్మీ, డా.పి.అన్నపూర్ణ, అభిరామ్, కరుణ, అశ్విని, మనోజ్, శోభ, శ్రీనివాస్, జి. జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డుల పంపిణీ

లబ్ధిదారులకు ఆసరా గుర్తింపు కార్డులను అందజేస్తున్న నాయకులు

తార్నాక, డిసెంబర్ 18 ప్రభాతవార్త: ప్రభుత్వం అందజేసే ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను స్థానిక టీఆర్ఎస్ నాయకులు గుండెల్లి మధుకర్, వార్డు మెంబర్ యాదగిరి, శివ తధితరులు తార్నాక లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు ఆదేశాల మేరకు వృద్ధులకు, మహిళలకు ఇబ్బందులు తెలత్తకుండా ఉండేందుకు తాము ఇంటింటికి వెళ్లి గుర్తింపు కార్డులను అందజేస్తున్నామని చెప్పారు.కిమ్తికాలనీ, నాగార్జునగర్, మారుతినగర్ తధితర ప్రాంతాల్లో కార్డులను పంపిణి చేశారు.

మాజీ ఎమ్మెల్యే జయసుధను కలిసిన లష్కర్ నేతలు

మాజీ ఎమ్మెల్యే జయసుధను సన్మానిస్తున్న నాయకులు

తార్నాక, డిసెంబర్ 18 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సినీ నటీ, సికింద్రాబాద్ మాజీ ఎమ్మెల్యే జయసుధను ఆమె నివాసంలో కలిసిశారు. టీపీసీసీ కార్యదర్శి నేతికార్‌సురేష్ లాల్, నాయకులు ప్రవీణ్‌లాల్ తో పాటు మరి కొందరు జయ సుధను కలిశారు. ఈ సందర్భంగా ఆమె నాయకులు, కార్యకర్తల యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి అందరు కలిసికట్టు గా పనిచేయాలని సూచించినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా సురేష్ లాల్ జయసుధను పుష్పగుచ్చాన్ని అందించి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా విమల్ ధరంషి

చిక్కడపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త: మహారాష్ట్రలో మీడియారంగంలో సేవలందిస్తున్న ఛైతలి విమల్ ధరంషిలను నియమించినట్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డబ్ల్యు.కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధరంషి మాట్లాడుతూ పార్టీ పంచసూత్రాలైన మాతృప్రేమతో పరిపాలన, ప్రజలందరికి ఉచితంగా విద్య, వైద్యం, దేశవ్యాప్తంగా సంపూర్ణ మద్యపాన నిషేదం, మతసామరస్యాన్ని పాటిస్తూ గోవుకు జాతీయ ప్రాణిగా ప్రకటించాలనని, మానవసేవే మాధవ సేవే తమలక్ష్యమని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించడమే ముఖ్యలక్ష్యంతోపార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ హోదా ఇవ్వడం పట్ల పార్టీ జాతీయ అధ్యక్షుడు కెబి.శ్రీధర్, వర్కింగ్‌ప్రెసిడెంట్,మాజీ మంత్రతి మారెప్ప, జాతీయ ప్రధాన కార్యదర్శులు ఉదయలక్ష్మి, యోగేష్ కతరపాల్, ఐపీసీ కార్యవర్గసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీ పురోభివృద్ధికి తనవంతు కృషి చేస్తాననని విమల్ ధరంషి తెలిపారు.

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఎంఆర్‌పీఎస్ నాయకుల డిమాండ్

లక్ష్మణ్ కు వినతి పత్రం అందచేస్తున్న ఎంఆర్‌పీఎస్ నేతలు

ధర్నాచౌక్, డిసెంబర్ 18, ప్రభాతవార్త: పార్లమెంట్ శీతాకాల సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్‌ను వారు కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నేతలు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా ఎంఆర్‌పీఎస్ చేస్తున్న పోరాటాలకు మద్దతు ఇస్తూ వస్తున్న బీజేపీ పెద్దలు ఇప్పటికైనా పార్లమెంటులో ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంపీ లక్ష్మణ్‌ను కలసి వినతి పత్రం అందచేశామని తెలిపారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అందుబాటులో లేనందువల్ల నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్‌కు వినతిపత్రం అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నేతలు వి.ఎస్.రాజు మాదిగ, నలిమెల విజయరాంమాదిగ, బుష్పాక గణేష్ మాదిగ, అరుణ్ మాదిగ, రాష్ట్ర నాయకులు ఏర్పుల విష్ణుమాదిగ, మంధని శామ్యూల్ మాదిగ, ముషీరా బాద్ ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ మాదిగ, మలక్‌పేట్ ఇన్‌చార్జి నరసింహ మాదిగ, ఖైరతాబాద్ ఇన్‌చార్జి బోలిగిద్ద కుమార్ మాదిగ, కండే రాంకుమార్ మాదిగ, బంజారాహిల్స్ అధ్యక్షులు విజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంపై సవతి ప్రేమ చూపుతున్న కేసిఆర్‌ను నిలదీయాలి

కంటోన్మెంట్, డిసెంబర్ 18 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లో కలిసి ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంపై ముఖ్య మంత్రి కేసిఆర్ సవతి ప్రేమ చూపుతున్నారని కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ ఆరోపించారు. ఆదివారం 4వ వార్డు పికెట్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆర్.కె. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న వారంతా తెలంగాణ బిడ్డలేనని, వారికి కనీసం ఉచిత మంచినీరు సరఫరా చేయడంలో విఫలమైయ్యారన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, విజయానంద్, విజయ్ యాదవ్, సతీష్, అశోక్, కె.మధు, టోపీ శంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

అన్ని కులాల వారికి సమాన న్యాయం

సనత్‌నగర్ కార్పోరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

కానుకలను పంపిణీ చేస్తున్న కార్పోరేటర్

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని కులాల వారికి సమాన న్యాయం కల్పిస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని సనత్‌నగర్ కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశల మేరకు సనత్‌నగర్‌లోని సీఎస్ఐ చర్చీలో కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి చేతుల మీదుగా క్రైస్తవ సోఎదర సోదరీమణులకు క్రిస్మస్ గిఫ్ట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్, నాని, కృప, మోహన్, అంద్రయ్య, పుష్పలత, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకలు పంపిణీ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన క్రిస్మస్ కానుకలను ఆదివారం అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి లబ్దిదారులకు అందజేశారు. అమీర్‌పేట్ డివిజన్‌లోని ఎస్ఆర్‌నగర్‌లో రేహుబోత్ ప్రేయర్‌హౌస్, క్రిస్టియన్ ఫెలోషిప్ చర్చ్‌లలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సురేష్ మనోహర్, జాకోబ్, బెనోని రిచర్డ్, జాయ్ మనోహర్ కలిసి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస డివిజన్ ప్రెసిడెంట్ హనుమంతరావు, సీనియర్ నాయకులు అశోక్‌యాదవ్, కూతురు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు కృషి

దళిత వాడల్లో బసయాత్రను ప్రారంభించిన గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్, డిసెంబర్ 18 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్నట్లు గడ్డంగంగాధర్ ఫౌండేషన్‌చైర్మన్,టిఆర్ఎస్ నాయకులు గడ్డంశ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు.గడ్డంగంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన దళితవాడ బసయాత్రను ఆదివారం గౌలిగూడ సమీపంలోని సంజయ్‌నగర్‌లోశ్రీకారంచుట్టారు.ముందుకుగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటా నికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మొగురంబస్తీ, కొత్తబస్తీ,వాల్మీకినగర్,ఎల్లగందలబస్తీ తదితరబస్తీ దళితుల నివాసాలకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయాలేదా అన్ని ఆరా తీశారు.అందుకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని,కాని దళితబంధు అందలేదని అనేకమంది దళితులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డంగంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు తమ వంతు ఆర్థిక సహాయం అందచేయడంతోపాటు యువతీ,యువకులకు ఉపాధి కల్పించేందుకుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు.అంగన్‌వాడి చిన్నారులకు యూనిఫాంలను అందచేసినట్లు తెలిపారు. ముమ్ముందు ప్రణాళిక ప్రకారం దళితబస్తీలో బసయాత్రను కొనసాగిస్తామన్నారు.ప్రతిఆదివారం దళితవాడలో బసయాత్రను చేపట్టనున్నట్లు వివరించారు.ఈకార్యక్రమంలోస్థానిక బస్తీవాసులు,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీలోఫర్ వద్ద 400మందికి అన్నదానం

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త: రెడీటూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నీలోఫర్ ఆసుపత్రి ఆవరణలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రోగులు వారిబంధువులకు సుమారు 400మందికి అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ టీం లీడర్ ప్రకాశ్ మాట్లాడుతూ ఇలా ప్రతిఆదివారం ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద, రైల్వేస్టేషన్ల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైతే అకలితో అలమటిస్తారో అలాంటి వారికి మేమున్నాం అని రెడిటూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్దిశంకర్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నామన్నారు. ఈకారక్రమంలో కోఆర్డినేటర్ ప్రకాశ్ యాదవ్, శివచైతన్య, లక్ష్మణ్, నవీన్,నరేంద్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడిగా పాండయ్య

పాండయ్యకు నియామకపత్రాలను అందిస్తున్న రిటర్నింగ్ అధికారులు వి.మోహన్‌రావు, వి.నాగభూషణం

చిక్కడపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త: వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో రమేశ్‌రెడ్డి 208 ఓట్ల భారీ తేడాతో ఘన విజయం సాధించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఎన్నికలు జరగగా మొత్తం 1034 ఓటర్లుండగా కేవలం 398 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 4 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఓట్ల లెక్కింపు జరగ్గా రమేశ్‌రెడ్డికి 301 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి ఆర్.వివేక్‌కు 93 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన వరాల మోహన్‌రావు 208 ఓట్ల తేడాతో రమేశ్‌రెడ్డి గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్కు వద్ద సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు వెంకటకృష్ణ(బబ్లూ), ఎస్.మురళీకృష్ణ, ఎం.దామోదర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్‌గౌడ్, క్లబ్ ప్రతినిధులు ఆర్.సంతోష్‌గౌడ్, గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్, ఎంఎన్.రావు, తమిళ్ రాజు, భగత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

తనకు ఓట్లు వేసిన వారికి ధన్యవాదాలు.. వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష పదవికి పోటీ చేసిన ఆర్.వివేక్ మాట్లా డుతూ ఎన్నికల్లో వాకర్ల ఆశీర్వాదంతో తనకు 93 అమూల్యమైన ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఇక నుంచి పార్కు అభివృద్ధికి తాను కూడా భాగస్వామునై అన్ని విధాలుగా అభివృద్ధికి తోడ్పాటును అందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

గోల్నాకలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్‌కానులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని గంగానగర్‌లో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బెత్లేహేమ్ చర్చిలో జరిగిన ఈవేడుకలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాజరై క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు

30శాతం జీతాలు పెంచడం చారిత్రక నిర్ణయం

చిక్కడపల్లి, డిసెంబరు 18ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్‌సిలో 30శాతం జీతాలు పెంచడం చారిత్రక నిర్ణయమని టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మెడికల్ అండ్ హె